తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
11 మార్చి 2024
పేజీలు : 08





# మల్కాజ్‌గిరి మస్ట్





## రేవంత్ కాంగ్రెస్ నేతల ఫోకస్ అక్కడే

- బిజెపికి కూడా పట్టుదలగా భావిస్తున్న సీటు
- పలు నియోజకవర్గాల్లో గట్టి పోటీ





**హైదరాబాద్,ఏప్రిల్10 (జనంసాక్షి) :**

మల్కాజిగిరి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి కీలకంగా మారింది. ఇక్కడి నుంచి ఎంపిగా గెలిచిన రేవంత్ రెడ్డి సిఎం కావడంతో..ఇప్పుడీ సీటు ప్రతిష్టాత్మకంగా మారింది. అలాగే తెలంగాణ నుంచి ఎక్కువ సీట్లు గెలవడం కూడా సిఎం రేవంత్ రెడ్డికి అసవరం. లేకుంటే కాంగ్రెస్ ప్రతిష్ట మసకబారగలదు. ఈ క్రమంలో అనేక సీట్లను దక్కించుకోవడం కోసం రేవంత్ సొతంంగా వ్యహాలు రచిస్తున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ.. ఆ తర్వాత జరిగిన సార్వత్రిక బరిలో నిలిచిన రేవంత్ మల్కాజిగిర ఇనుంచి విజయం సాధించారు. రాజకీయంగా మరింత ఉన్నతస్థాయికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలోనే మల్కాజిగిరిలో ఈసారి అలాంటి సీన్ రిపీట్ కానుందా అనే ఆసక్తి నెలకొంది. రాష్ట్రంలో ప్రస్తుతం అత్యంత కీలక పదవుల్లో ఉన్న ఇద్దరు నేతలకు 2019 ఎన్నికలు పూర్తిగా కలిసి వచ్చాయని చెప్పవచ్చు. 2018 డిసెంబర్ 7న జరిగిన శాసనసభ ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గం నుంచి ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి చెందారు. అలాగే, నగరంలోని అంబర్‌పేట అసెంబ్లీ నుంచి ప్రస్తుత బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పోటీచేసి కొద్దిపాటి తేడాతో ఓటమి పాలయ్యారు. అయితే, పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న ఇద్దరు నేతలను అసెంబ్లీ ఎన్నికలు తీవ్ర నిరాశకు గురిచేసినప్పటికీ.. పార్లమెంట్ ఎన్నికలు వరంగా మారాయి. కొడంగల్‌లో ఓడిన రేవంత్‌రెడ్డి.. 2019 ఏప్రిల్‌లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో విజయదుందుభి మోగించారు. గ్రేటర్‌లోని మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి తన సమీప ప్రత్యర్థిపై 80,392 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. అలాగే, అంబర్‌పేటలో ఓడిపోయిన కిషన్‌రెడ్డి.. సికింద్రాబాద్ పార్లమెంట్ నుంచి బరిలోకి దిగి విజయకేతనం ఎగురవేశారు. తన సమీప ప్రత్యర్థిపై 62,114 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కేవలం నాలుగు నెలల్లోనే ఇద్దరు నేతలకు విజయం వరించింది. ఇదిలా ఉండగా, పార్లమెంట్‌లోకి అడుగు పెట్టిన తర్వాత రేవంత్‌రెడ్డి దశ మారిపోయింది. అప్పట్లో రాష్ట్ర కాంగ్రెస్లో కీలకంగా వ్యవహరిస్తున్న ఆయనకు రెండేళ్లలో టీపీసీసీ ప్రెసిడెంట్ పదవి లభించింది. తాజా ఎన్నికల్లో తన సొంత నియోజకవర్గమైన మిగితా 2లో

---

### ముస్లిం సోదరులు పండగను
## ప్రశాంతంగా జరుపుకోవాలి

- 200 మంది పోలీసు, ఏఆర్ సిబ్బందితో బందోబస్తు
- ఈద్గా, ప్రార్థనా మందిరాల వద్ద కట్టు దిట్టమైనా భద్రత
- జిల్లా ఎస్పీ ఎన్. కోటిరెడ్డి



**తాండూరు ఏప్రిల్ 10 (జనంసాక్షి) :**

ముస్లిం సోదరులు పండగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ఎన్. కోటిరెడ్డి పేర్కొన్నారు. బుధ వారం తాండూరు పట్టణ సమీపం చెన్ గెష్ పూర్ రోడ్డు మార్గంలోని ఈద్గా మైదానంను జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ,డీఎస్పీ బాలకృష్ణ రెడ్డితో కలిసి సందర్శించి ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ ఎన్. కోటిరెడ్డి మాట్లాడు తూ ముస్లిం సోదరులు పవిత్రంగా జరుపు కునే రంజాన్ పండగ సందర్భంగా తాండూరులో ఏర్పాట్లతో పాటు బందో బస్తుకు దృష్టి సారించడం జరిగిందన్నారు. ముస్లిం సోదరులు పండగను ప్రశాంతంగా జరుపుకునేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలీసు, ఏఆర్, ట్రాఫిక్ సిబ్బందితో పాటు ఇతర శాఖల నుంచి దాదాపు 200 మంది సిబ్బందితో ఈద్గా మైదానం, ప్రార్థనా మందిరాల వద్ద బందోబస్తు చర్యలు చెపడుతున్నామన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ పండగను ప్రశాంతంగా జరుపుకోవాలని, మత సామరస్యతను చాటుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రూరల్, పట్టణ సీఐలు అశోక్ కుమార్, సంతోష్ కుమార్, ఎస్ఐలు విఠల్ రెడ్డి, ఎస్ఐలు విఠల్ రెడ్డి, కాశినాథ్, విద్యుత్ ఏడీ ఆదినారాయణ, ఏఈ రఘువీరారెడ్డి, ఈద్గా కమిటి చైర్మన్ యూసుఫ్ ఖాన్, కమిటి సభ్యులు ఉన్నారు.

---

### కాంగ్రెస్ పార్టీ ప్రభంజనాన్ని దేశవ్యాప్తంగా ఎవరు ఆపలేరు. చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి



**శంషాబాద్, ఏప్రిల్ 10 (జనంసాక్షి) :**

దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరని చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి తెలిపారు. శంషాబాద్ మండలం మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ఆధ్వర్యంలో శంషాబాద్ మండల పరిధిలోని మల్కారం గ్రామ మాజీ సర్పంచ్ భర్త యాదగిరి రెడ్డితో సహ 300 బిఆర్ఎస్ పార్టీ నాయకులు

మిగితా 2లో

---



పట్టుబడిన సిగరెట్లు నిందితులతో పోలీసులు

## ఎస్వోటీ పోలీసులు దాడులు

- గగన పహడ్ పారిశ్రామికవాడలో 1కోటి 48 లక్షల నకిలీ సిగరెట్ల పట్టివేత
- నలుగురు వ్యక్తులు అరెస్టు

**శంషాబాద్, ఏప్రిల్10 (జనంసాక్షి) :**

కోటి 48 లక్షల నకిలీ సిగరెట్లు స్వాధీనం చేసుకున్న ఘటన శంషాబాద్ ఆర్ జి ఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపిన వివరాల ప్రకారం పోలీస్ స్టేషన్ పరిధిలోని గగన్ పహాడ్ లో గుట్టు చప్పుడు కాకుండా నకిలీ సిగరెట్లు తరలిస్తున్న విషయంపై నిర్దిష్ట సమాచారం పోలీసులకు అందడంతో, అప్రమత్తమైన ఎస్ఓటి మిగితా 2లో

---

### చామల కిరణ్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి
### పీసీసీ అధ్యక్షులు, సీఎం రేవంత్ రెడ్డి



**ఎల్‌బి నగర్ ఏప్రిల్ 10 (జనం సాక్షి) :**

మునుగోడు శాసనసభ్యులు, భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ కోమట ిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన భువనగిరి పార్లమెంట్ స్థాయి సమీక్షా సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి భువనగిరిలో భారీ మెజార్టీ సాధించేలా సమిష్టిగా కృషిచేయాలని దిశానిర్దేశం చేసారు. ఈ సమావేశంలో భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమారురెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ , ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, సీఎం సలహాదారులు శ్రీ వేం నరేందర్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కస్టమర్లు దైవంతో సమానం

## మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పట్లోళ్ల దీప నర్సింలు



**తాండూరు ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** కస్టమర్లు దైవంతో సమానమని మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పట్లోళ్ల దీప నర్సింలు పేర్కొన్నారు. బుధవారం తాండూరు పట్టణంలోని మల్లప్ప మడిగే దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన రాఘవేంద్ర మెస్స్ హోటల్‌ను మున్సిపల్ వైస్-చైర్ పర్సన్ పట్లోళ్ల దీప ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హోటల్ కు వచ్చే కస్టమర్ల పట్ల అభిమానంతో మెలగాలని నిర్వాహకులకు సూచించారు. అదేవిధంగా వ్యాపారం దినదిన అభివృద్ధి చెందాలని భగవంతుని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథి హాజరైన మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పట్లోళ్ల దీప నర్సింహులును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర హోటల్ యాజమాన్యం కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# చికిత్స పొందుతున్న వ్యక్తికి మెరుగైన వైద్యం అందించాలి

## తలకొండపల్లి జెడ్పీటిసి ఉప్పల వేంకటేష్



**తలకొండపల్లి ఏప్రిల్ 10(జనంసాక్షి):** మండల పరిధిలోని సంగాయిపల్లి గ్రామానికి చెందిన యోన్నం దివాకర్ రెడ్డి ఇటీవల కందుకూరు గేట్ దగ్గర బైక్ ప్రమాదంలో గాయపడి హైదరాబాదులోని మ్యాక్స్ కూర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని ఉప్పల వేంకటేష్ మిత్ర మండలి సభ్యులు గ్రామ యువ నాయకుడు సంపత్ కుమార్ ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి జడ్పీటిసి ఉప్పల వెంకటేష్ హాస్పిటల్ వెళ్లి యోన్నం దివాకర్ రెడ్డి,ని పరామర్శించారు. మెరుగైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు వేదం ఉదయ్ శంకర్,తిరుపతి,యువ నాయకులు సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దళిత నాయకుని జన్మదిన వేడుకలు

## ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి కృష్ణ మాదిగ

**తలకొండపల్లి ఏప్రిల్ 10(జనంసాక్షి):** మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి కృష్ణ మాదిగ జన్మదినం బుధవారం మండల దళిత సంఘ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదినం పురస్కరించుకొని ప్రత్యేకంగా తయారు చేయించిన కేకును కట్ చేసి పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. ఈ జన్మ దిన వేడుకలలో తలకొండపల్లి ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు జోగు రమేష్,చెవిటి విజయ్ కుమార్, బండగల్ల చందు,సంపత్ కుమార్, శ్రీశైలం, మల్లేష్, శ్రీనివాసరెడ్డి, పాండు యాదవ్, తూర్పు శ్రీను, పోతుగంటి గణేష్, మహేష్, నరసింహ పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంపై డివిజన్ల అధ్యక్షులతో మధుయాష్కీ గౌడ్ సమీక్ష



**ఎల్బీనగర్ ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మల్కాజ్గిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గారి కి మద్దతుగా చేపట్టవలసిన ప్రచారంపై ఎల్బీనగర్ నియోజకవర్గంలోని 10 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో (అనారోగ్యంతో ఒక డివిజన్ అధ్యక్షుడు రాలేదు) టీపీసీసీ లిప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ గారు, పట్నం సునీత మహేందర్ రెడ్డి గారి కుమారుడు రినీష్ రెడ్డి గారితోలి కలిసి వనస్థలిపురంలోని పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. డివిజన్లో వారీగా ఎన్నికల ప్రచారం చేపట్టాల్సిన తీరుపై సమీక్షించారు. ఆయా డివిజన్ల వారిగా కార్యకర్తల సమావేశం తో పాటు.. కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని ఈ సందర్భంగా మధుయాష్కీ గౌడ్ గారు డివిజన్ అధ్యక్షులకు సూచించారు. ఈనెల 16న ఉదయం నుంచి రాత్రి వరకు ఎల్బీనగర్ నియోజకవర్గ మంతట ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి పర్యటిస్తారని, అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు రూపొంది తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. క్షేత్రస్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం తీసుకెళ్లాలని, అన్ని వర్గాల ప్రజలను కలుసుకొని .. పార్టీ మేనిఫెస్టోని , తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. ఎన్నికల ప్రచారానికి దాదాపుగా ఇంకా నెలరోజుల సమయమే ఉండటంతో పార్టీ అభ్యర్థిని గెలిపించడమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని ఆయన సూచించారు. సమావేశంలో పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం మహిళా విభాగం, ఎస్టీ విభాగం అధ్యక్షులు కూడా పాలుపంచుకున్నారు.

కాలనీలు బస్తీలలో ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి మద్దతుగా విస్తృత ప్రచారం చేయాలని, ఇందుకు సంబంధించిన కరపత్రాలు ఇతర మెటీరియల్ను అందజేస్తామని ఈ సందర్భంగా రినీష్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా డివిజన్ల అధ్యక్షులు మకుటం సదాశివుడు, లింగాల కిషోర్ గౌడ్, కుట్ల నర్సింహా యాదవ్, వేణుగోపాల్ యాదవ్, గజ్జి శ్రీనివాస్ యాదవ్, శ్రీపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి,దెందిశశిధర్ రెడ్డి, బుడ్డ సత్యనారాయణ, మంజులా రెడ్డి, కలిపినా నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు స్వర్ణ మాధవి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమేష్ పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకను పార్లమెంటుకు పంపించాలి

- **ఈ ప్రాంత దళితుల రూపురేఖలు మారాలంటే ఆర్ఎస్పీనే గెలవాలి**



**తలకొండపల్లి ఏప్రిల్ 10(జనంసాక్షి):** ఎందరో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన గొప్ప ప్రజా నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,ను ఎంపీగా గెలిపించి పార్లమెంటుకు పంపించాలని తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలిత జోతయ్య అన్నారు. బుధవారం తలకొండపల్లి మండల కేంద్రంలో దళిత సంఘాల నాయకులతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జోతయ్య మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకుల పాఠశాల ప్రధాన కార్యదర్శిగా నిధులు నిర్వహించి ఎంతోమంది ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ పిల్లల భవిష్యత్తును తీర్చి దిద్దినట్లు పేర్కొన్నారు. గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు బోధనను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉండే విధంగా ప్రతి ఒక్కరిని గురుకుల పాఠశాలలో చేర్పించే విధంగా ఆ పాఠశాలలకే పేరు తెచ్చినట్లు ఆయన తెలిపారు. ఎంతోమంది విద్యార్థులను డాక్టర్లు, ఇంజనీర్లుగా తీర్చిదిద్దిన ఘనత ప్రవీణ్ సార్ కు దక్కిందన్నారు. ఎంతోమంది దళిత మైనార్టీ పిల్లలు విదేశాల్లో చదువుకునేందుకు ప్రభుత్వం ప్రోత్స హించే విధంగా గురుకుల పాఠశాలలు మార్చాడని, ఇలాంటి నాయకున్ని రాజకీయాల్లో గెలిపించుకొని తమ పేద ప్రజలకు అండగా ఉండేందుకు కాపాడుకోవాలని ఆయన అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని అన్ని గ్రామాల పేద ప్రజలు స్వచ్ఛందంగా,పార్టీలకతీతంగా ఏకమై పార్లమెంట్ సభ్యునిగా ప్రవీణ్ కుమార్,ను గెలిచేందుకు కృషి చేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ పూలే రంగారెడ్డి జిల్లా కమిటీ అధ్యక్షులు దరువుల శంకర్,జిల్లా దళిత నాయకులు సొల్లు సుధాకర్,పోతుగంటి మల్లేష్,తుమ్మలకుంట సర్పంచ్ లక్ష్మణ్ నాయక్,బీసీ నాయకులు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్‌గిరి మస్ట్

కొడంగల్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. కాగా, ఎంపీగా గెలుపొందిన కిషన్‌రెడ్డికి మోదీ ప్రభుత్వంలో కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి పదవి లభించింది. రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి తాజా అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం ఎదురైంది. 119 స్థానాల్లో కేవలం 39 సీట్లను దక్కించుకుని ప్రతిపక్ష స్థానానికి పరిమితమైంది. అయితే, 64 సీట్లను కైవసం చేసుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కృషి చేస్తోంది. ఈ మేరకు గ్రేటర్‌లోని ఆయా సెగ్మెంట్ల నుంచి బలమైన అభ్యర్థులను బరిలో నిలిపింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని హుజూరాబాద్ అసెంబ్లీ నుంచి పోటీ చేసి ఓటమి పాలైన బీజేపీ నేత ఈటల రాజేందర్ ప్రస్తుత ఎంపీ ఎన్నికల్లో మల్కాజిగిరి స్థానం నుంచి బరిలో దిగుతున్నారు. ఆయనను కాంగ్రెస్ తరఫున రంగారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్‌గా పనిచేసిన సునీతా మహేందర్ రెడ్డి ఢీకొంటున్నారు. హుజురాబాద్‌లో ఓటమి చెందిన రాజేందర్‌కు మల్కాజిగిరి కలిసి వస్తుందా.. లేదా అనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు ఖైరతాబాద్‌లో ఎమ్మెల్యేగా గెలుపొందిన దానం నాగేందర్.. సికింద్రాబాద్ పార్లమెంట్‌లో విజయకేతనం ఎగురవేసి డబుల్ విక్టరీని సొంతం చేసుకుంటాడా.. లేదా అనే ఆసక్తి నెలకొంది. ఇకపోతే కడియం కావ్య బిఆర్ఎస్ టిక్కెట్ పొంది, తిరిగి కాంగ్రెస్‌లో చేరి పరీక్షించుకోబోతున్నారు. ఆమెకు పోటీగా బిఆర్ఎస్‌నుంచి బయటకు వచ్చిన ఆరూరి రమేశ్ బిజెపి నుంచి పోటీ పడుతున్నారు. చేవెళ్లలో ప్రస్తుత ఎంపి రంజిత్ రెడ్డి కూడా కారు దిగి చేయి అందుకున్నారు. మొత్తంగా పలు నియోజకవర్గాల్లో పార్టీలు మారిన నాయకులు పోటీ పడుతున్నారు.

# ఎస్వోటీ పోలీసులు దాడులు

పోలీసులతో పాటు స్థానిక పోలీసులతో కలిసి సంయుక్తంగా నకిలీ సిగరెట్ల లోడుతో వస్తున్న కంటైనర్ లారీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నకిలీ సిగరెట్ల రవాణాలో భాగస్వాములైన సిగరెట్లు రవాణా చేస్తున్న వ్యక్తి బీహార్ రాష్ట్రం ముజాఫర్ పూర్ కు చెందిన రవికాంత్ కుమార్ , హర్యానా సర్దార్ మండల్ అద్వార్ గ్రామానికి చెందిన కంటైనర్ డ్రైవర్ మహమ్మద్ షాహజాద్, క్లీనర్ ముబ్రిక్ ఖాన్ , హైదరాబాద్ శాలిబండ చెందిన స్థానిక ట్రాన్స్ పోర్టర్ సయిద్ ఇలియాసుద్దిన్, బిహార్ రాష్ట్రంలోని గయా ప్రాంతానికి చెందిన నకిలీ సిగరెట్ల పంపిణీ దారుడు సుభాష్, (తప్పించుకున్న వ్యక్తి), నకిలీ సిగరెట్లు కొనుగోలు చేసిన వ్యక్తి హైదరాబాదులోని కిషన్ బాగ్ కు చెందిన కు చెందిన రేహన్ ఖాన్ లను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. వీరి వద్ద నుంచి సిగరెట్లు తరలిస్తున్న కంటైనర్ తో పాటు 1 కోటి 48 లక్షల విలువైన నకిలీ సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రభంజనాన్ని దేశవ్యాప్తంగా ఎవరు ఆపలేరు.

## చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి

కార్యకర్తలు ఎంపీ రంజిత్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే 6 గ్యారంటీలను ప్రతి ఇంటికి చేరుస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోని పేదలకు న్యాయం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇల్లు భూమి లేని నిరుపేదలకు భూమి ఆరోగ్యశ్రీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. బడుగు బలగిన మైనార్టీ వర్గాల ఆశాజ్యోతి కాంగ్రెస్ పార్టీ అన్నారు. గత పది సంవత్సరాలలో దొరల పాలనలో తెలంగాణ బందిఅయిందన్నారు. గొప్పలు చెప్పడమే తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు. చేవెళ్ల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తిన్నారు. ప్రతి సమస్యను తీర్చే ప్రయత్నం చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వం రైతు ప్రభుత్వం బడుగు బలహీన మైనార్టీల ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణలో అత్యధిక ఎంపీ సీట్లు గెలుచుకునేది కాంగ్రెస్ పార్టీ అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కస్తూరి నరేందర్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మహేందర్, ఉపాధ్యక్షులు కోటీశ్వర్ గౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫక్రుద్దీన్, మాజీ సర్పంచ్ సిద్దేశ్వర్, మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్, రాజు రెడ్డి, సురేష్ నాయక్, ఆనంద్, ప్రభాకర్, రవీందర్ గౌడ్ లక్ష్మయ్య, ఆంజనేయులు, మల్లికార్జున్, శీను, అశోక్, మనోజ్, హైమద్, నందు, శ్రీకాంత్, బన్నీ ,శివ తదితరులు పాల్గొన్నారు.

# పొద్దు తిరుగుడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

## పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, వైస్ చైర్మన్ కూన రవి



**తలకొండపల్లి ఏప్రిల్ 10(జనంసాక్షి):** తలకొండపల్లి మండల కేంద్రంలో బుధవారం వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పొద్దు తిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి స్థానిక సింగల్ విండో కార్యాలయంలో మండలవ్యవసాయ అధికారి రాజు,సింగల్ విండో డైరెక్టర్ల,తో కలిసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ కేశవరెడ్డి మాట్లాడుతూ తలకొండపల్లి మండలంలో నూతనంగా రంగారెడ్డి జిల్లాలోనే తలకొండపల్లిలో మొదటగా పొద్దు తిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని,దీంతోపాటు తలకొండపల్లి, చుక్కాపూర్,వెల్జాల్,గట్టుఇప్పలపల్లి,పడకల్ గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. వరి క్వింటాలకు 2203 రూపాయలు,పొద్దుతిరుగుడు క్వింటాలుకు 6760,రూపాయలు చొప్పున ప్రభుత్వం మద్దతు ధర కేటాయించిందని తెలిపారు. ఇట్టి సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని కనీస మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కూన రవికుమార్,సింగల్ విండో డైరెక్టర్లు యాదయ్య,శ్రీను,శేఖర్,దేవుల నాయక్,సీఈవో ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

## చేవెళ్ల పార్లమెంట్‌లో బీజేపీకి బిగ్‌షాక్



రాజేంద్రనగర్ (జనంసాక్షి) : రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని లక్ష్మీగూడ, మల్లాపూర్ గ్రామానికి చెందిన బిజెపి నాయకులు పెద్దఎత్తున కాంగ్రెస్‌లో చేరారు. స్థానిక నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి నరేందర్ ఆధ్వర్యంలో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకొన్నారు.

## సిగ్నేచర్ ఐఏఎస్ అకాడమీ ప్రారంభం



మేడిపల్లి (జనంసాక్షి) : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఉప్పల్ డిపో వద్ద గల చెన్నారెడ్డి ఎన్‌క్లేవ్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన "సిగ్నేచర్ ఐఏఎస్ అకాడమీ"ని స్పీకర్ గడ్డం ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంగతుర్తి రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కొండా సారూ.. ఏం సెప్తిరి ఏం సెప్తిరి!

### చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డిపై స్థానిక యువత సెటైర్లు



రంగారెడ్డి/చేవెళ్ల (జనంసాక్షి) : ఏం సెప్తిరి.. ఏం సెప్తిరి.. మీరెప్పుడూ ఇలాగే సెప్తారా...? అంటూ చేవెళ్ల బీజేపీ లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డిపై సెటైర్ల మీద సెటైర్లు పడుతున్నాయి. అంతేకదా మరీ...ఐదేండ్ల పాటు ప్రజల సంక్షేమం, అభివృద్ధి గురించి పట్టని ఆయన అకస్మాత్తుగా ఇప్పుడొచ్చి జనానికి వాటి గురించి చెబుతుంటే జనం విస్తుపోతున్నారు. మంగళవారం షాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన ఆయన కేంద్రంలోని బీజేపీ తీసుకొచ్చిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి నొక్కి వక్కాణించారు. స్థానిక యువతకు వాటిపై ఇప్పుడిప్పుడే అవగాహన ఏర్పడుతోందని చెప్పుకొచ్చారు. ఇక్కడే అసలు తిరకాసుంది. గత ఐదేండ్లు కాదు.. అంతకుముందున్న ఐదేండ్లు, అంటే 2014 నుంచి ఇప్పటిదాకా మొత్తం పదేండ్లపాటు దేశానికి, ఇంకా చెప్పాలంటే తెలంగాణకు, మరీ స్పష్టంగా చెప్పాలంటే చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గానికి బీజేపీ ఏం ఒరగబెట్టిందో చెప్పాలి. అచ్చేదిన్, మేకిన్ ఇండియా, విశ్వగురు తదితర నినాదాలతో ఊదరగొట్టిన కాషాయ పార్టీ... వాటిలో ఒక్కటన్నా నెరవేర్చిందా అనే దానికి విశ్వేశ్వరరెడ్డి ఇప్పుడు సమాధానం చెప్పాలి. పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలతో నియోజకవర్గంలోని లక్షలాది మంది సామాన్య, మధ్య తరగతి ప్రజలపై విపరీతమైన భారాలు పడ్డాయి. చిరు వ్యాపారులు, మోటారు సైకిళ్ల మీద తిరిగి అమ్ముకునే చిన్నపాటి బేరగాళ్లు... పెట్రో భారాలను భరించలేక తమ వ్యాపారాలను మూసేసుకున్నారు. దీంతో వేలాది కుటుంబాలు వీధిన పడ్డాయి. 2014లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ...2 దిగిపోయే నాటికి రూ.500గా ఉన్న గ్యాస్ బండ ధర... వంద రెట్లు ఎకగాబి రూ.వెయ్యికి చేరుకుంది. దీంతో ప్రతీ సామాన్యుడి వంటిట్లో మంటలు చెలరేగాయి. ఇవేనా... బీజేపీ అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు..? ఈ ప్రశ్నలకు విశ్వేశ్వరరెడ్డి సమాధానం చెప్పాలని జనం నిలదీస్తున్నారు.

ఇక ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామంటూ 2014 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ హామీనిచ్చి, గద్దెనెక్కింది. ఆ చొప్పున ఇప్పటి వరకూ పదేండ్ల కాలంలో 20 కోట్ల ఉద్యోగాలివ్వాలి.. ఇచ్చారా..? అనే యువత ప్రశ్నకు కొండా గారు ఏం సమాధానం చెబుతారు? మరోవైపు చేవెళ్ల లోక్‌సభ పరిధిలోని యువతకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల ద్వారాగానీ, ఆ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉద్యోగ, ఉపాధి అవకాశాల ద్వారా గానీ ఎంతమందికి పని దొరికింది? ఎంతమందికి కొలువులు దక్కాయనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. వారి కోసం ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమాలు ఏమైనా ఏర్పాటు చేశారా? అంటే అదీ లేదు. నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకుల కోసం నిర్దిష్టంగా ఏమైనా శిక్షణ కేంద్రాలను నిర్వహించి, వాటి ద్వారా ఏమైనా స్వయం ఉపాధి అవకాశాలను కల్పించారా..? అంటే ఆ ముచ్చటే లేదు. మరి అలాంటప్పుడు బీజేపీ అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పుడిప్పుడే యువతకు చేరుతున్నాయి.. అనటంలో అసలు అర్థమే లేదు.

# 4 నెలల్లోనే తెలంగాణ నాశనం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు.. ఆర్ఎల్ఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి



మేడిపల్లి (జనంసాక్షి) : నాలుగు నెలల్లోనే తెలంగాణను నాశనం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తెలంగాణను కెసిఆర్ తీసుకొస్తే ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం ఆగం చేస్తుందన్నారు. పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కేబీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సన్నాహక సభకు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. లీడర్లు పోయిర్రు తప్ప గులాబీ సైన్యం పోలేదన్నారు. పదేండ్లలో ఎన్నో పనులు చేశామని, ప్రజలకు మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ గద్దె నెక్కిందని అన్నారు. రుణమాఫీ ఎటుపాయే? ఆరు గ్యారంటీలు ఏమాయే అని ఆయన ప్రశ్నించారు. 100 రోజులు గడిచిన ఇప్పటివరకు నువ్వు చేసింది ఏందని సీఎంను పరోక్షంగా ప్రశ్నించారు. లంక బిందెల గురించి ఎవరు మాట్లాడుతారు దొంగలు మాట్లాడుతారని ఎద్దేవా చేశారు. హామీలు అమలు చేయకపోతే వెంటాడుతామని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మల్కాజిగిరి స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. తనను ఆశీర్వదించి టికెట్ ఇచ్చినందుకు కేసీఆర్‌కు ఆర్ఎల్ఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, జంట కార్పొరేషన్‌ల కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ బోడుప్పల్ అధ్యక్షులు మంద సంజీవ్ రెడ్డి, మేయర్ సామల బుచ్చి రెడ్డి, పోచారం చైర్మన్ కొండల్‌రెడ్డి, ఘట్‌కేసర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్, కార్యకర్తలు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## ముస్లీం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు



సిటీబ్యూరో (జనంసాక్షి) : మానవళి హితాన్ని ఆకాంక్షించే పవిత్రమైన రంజాన్ పర్వదినాన్ని అత్యంత భక్తి ప్రపత్తులతో జరుపుకోవాలని గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి ఆకాంక్షించారు. గంగా జమునా తెహజీబ్ సంస్కృతిని ప్రతిబింబించేలా పవిత్ర రంజాన్ పండగను నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా ఆమె ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## మౌలాలి బస్‌స్టాప్ వద్ద చలివేంద్రం



హైదరాబాద్ (జనంసాక్షి) : శ్రీ సత్య సాయి సేవా సంస్థ తార్నాక మహిళా విభాగం వారి ఆధ్వర్యంలో తార్నాకలోని మౌలాలి బస్‌స్టాప్ వద్ద చలివేంద్ర కేంద్రాన్ని, ఉచిత మజ్జిగ శిబిరం ప్రారంభోత్సవానికి జీహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, తెలంగాణ కార్మిక విభాగం అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రారంభించారు. ఎండల తాకిడి వల్ల ప్రజలకు చల్లని తాగునీటి సౌకర్యం, ఉచిత మజ్జిగ అందించడం ఎంతో అభినందనీయమని వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తార్నాక మహిళా విభాగం కోర్డినేటర్ మీనాక్షి దేవి, సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



## నీటి వనరులను కాపాడుకుందాం

మేడిపల్లి (జనంసాక్షి) : రాబోయే రోజుల దృష్ట్యా మంచినీటి వనరులను కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు ఏర్పాటుచేసుకోవాలని బోడుప్పల్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు. బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో గృహ నిర్మాణం చేపడుతున్న యజమానులకు, ఇదివరకు నిర్మించుకున్నవారికి పలు సూచనలు చేశారు. వర్షాకాలం నాటి నీటి నిల్వలను ఒడిసిపట్టుకుంటేనే భవిష్యత్‌కు ఉపయుక్తమని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఇంకుడు గుంతలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని చెప్పారు.

## అనుమతుల్లేకుండా అడ్మిషన్లు

### సెయింట్ జోసెఫ్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి : ఏఐఎస్ఎఫ్



మేడపల్లి (జనంసాక్షి) : బుధవారం నాడు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా, అక్రమంగా అడ్మిషన్లు చేస్తున్నారని, డొనేషన్ల పేరు మీద అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సెయింట్ జోసెఫ్ పాఠశాలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని పాఠశాల ముందు బైఠాయించడం జరిగింది. ఈ సందర్భంగా ఎండీ అన్వర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా, అక్రమంగా అడ్మిషన్లు చేస్తూ, డొనేషన్ల పేరు మీద అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారు. బిల్డింగ్ నిర్మాణ దశలోనే ఉన్నది. విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన కనీసం పట్టించుకునే పరిస్థితిలో లేరు. మామూళ్ల మత్తులో ఉన్నారా లేక నిర్లక్ష్యంతో ఉన్నారా అనే సందేహం కలుగుతున్నదని, సెయింట్ జోసెఫ్ పాఠశాల యాజమాన్యం యథేచ్ఛగా విద్యా వ్యాపారం చేస్తున్నదని, వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు హరీష్, నాయకులు అరవింద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## యాచారం మండల ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు షాహిద్



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్10(జనంసాక్షి)** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని యాచారం మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు షాహిద్ శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మండుటెండల్లోనూ ఎంతో నియమ నిష్ఠలతో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు నిర్వర్తించడం గొప్ప విషయమని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలతో జీవించాలని, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. నెల రోజుల పాటు ప్రత్యేక ప్రార్థనలు, ఉపవాస దీక్షలు, దాన ధర్మాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో నిమగ్నమైన ముస్లిం సోదరులు, అదే స్ఫూర్తితో గురువారం నాటి ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ ను కూడా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు.

## యమ్మీ యమ్మీ ట్రీ మండి బిర్యానీ సెంటర్ ప్రారంభం..



**కాప్రా, ఏప్రిల్ 10 (జనంసాక్షి) :** డాక్టర్ ఏ ఎస్ రావ్ నగర్ మహేష్ నగర్ రాధికా క్రాస్ రోడ్స్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన "యమ్మీ యమ్మీ ట్రీ మండి బిర్యానీ" సెంటర్ ను బుధవారం ఉప్పల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కస్టమర్లకు నాణ్యమైన ఆహారం ఉంది అందించి వినియోగదారుల మండలలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మాజీ కార్పొరేటర్ ధనపాల్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి, విఠల్ నాయక్, శెట్టి ప్రసాద్, అజీజ్, రాఘవ రెడ్డి, యాదగిరి, శ్రీకాంత్ రెడ్డి, భూపాల్ రెడ్డి, సీతారాం రెడ్డి, పెద్ది శ్రీను, పెద్ది నాగరాజు, శ్రీకాంత్ గౌడ్, లింగం, రాకేష్, పూర్ణ యాదవ్, సాయి, వెంకట్ రెడ్డి, సాయి కాప్రా, జి సత్యనారాయణ, టి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ మార్క్ పాఠశాలలో స్ట్రాంగ్ రూమ్ పరిశీలన.

### సి. సి .కెమేరాలు, కట్టుదిట్టమైన భద్రత మధ్య ఈవీఎంలు సహాయ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు



**తాండూరు ఏప్రిల్ 10(జనంసాక్షి) :** మే 13న పార్లమెంటు ఎన్నికలు నిర్వహించుటకు తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్ కు వచ్చిన ఈవీఎంలు తాండూర్ లోని సెయింట్ మార్క్ పాఠశాలలో ని స్ట్రాంగ్ రూమ్ లో పోలీస్ బందోబస్తు, సీసీ కెమెరాలు మధ్య కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. పోలీసు, పారా మిలిటరీ బృందం ఆధ్వర్యంలో తగు రక్షణ కల్పించి సీసీ కెమెరాల యుక్తముగా గల స్ట్రాంగ్ రూమును సందర్శించారు. ఈ సందర్భంగా సహాయ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ సీసీ కెమెరాలతో కట్టుదిట్టమైన భద్రత మధ్య ఈవీఎంలు భద్రపరచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలోతాండూరు తహసిల్దార్ తారా సింగ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**ఎల్. బి నగర్ ఏప్రిల్ 10(జనం సాక్షి ) :** బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ ఫంక్షన్ హాల్ లో మదర్ తేరి సా ఆధ్వర్యంలో ఫ్రీ బ్లడ్ క్యాంపు నిర్వహించడం జరిగింది మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ ప్రెసిడెంట్ శంకరయ్య ఆహ్వానం మేరకు ఎల్బీనగర్ నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ బోద రాజశేఖర్ గంగం శివ శంకర్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది బోద రాజశేఖర్ బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది బ్లడ్ డొనేట్ చేసిన ప్రతి ఒక్కరికి వీళ్ళ చేతుల మీదగా సర్టిఫికెట్ అందజేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల మరొకరి ప్రాణం కాపాడిన వారం అవుతామణి ప్రతి ఆర్ నెల నెల కు ఒకసారి రక్తదానం చేయడం వలన ఎలాంటి ఇబ్బంది ఉండదని వారు పేరుకొన్నారు.

## సహకరిస్తే గుడి అభివృద్ధికి, అన్నదాన కార్యక్రమానికి తన వంతు సహాయం చేస్తా

### గోవులకు పచ్చగడ్డి, పశువుల దాన, పండ్లు అందించిన.. భక్తుడు జైన్ శ్రీరామ్ రామ్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం ,ఏప్రిల్10(జనంసాక్షి):** ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న గోశాలలో ఉగాది పండగ పర్వదిన నేపథ్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, అనంతరం గోశాలలో గోవులకు, గోసంరక్షకులైన భక్తులు జైన్ శ్రీరామ్ రెడ్డి, తమ్మల్ల కృష్ణతో పాటు మరికొంతమంది, గోవులకు ప్రత్యేక పూజలు చేసి, గోవులకు సంబంధించిన గడ్డి, పశువుల దాన, పండ్లు తిను పదార్థాలను, జైన్ శ్రీరామ్ రెడ్డి, ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా జైన్ శ్రీరామ్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం, తన వంతుగా కృషి చేశానని, రాబోయే రోజుల్లో మరిన్ని నిర్మాణాలు చేపడతామని, దేవాదాయ ధర్మాదాయ శాఖ సహకరిస్తే, నూతన నిర్మానులతో పాటు, అన్నదాత వితరణ, ఇతర కార్యక్రమాలకు, తన వంతు సహాయం అందజేస్తామని తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

### మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్



**తలకొండపల్లి ఏప్రిల్ 10(జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెంకటాపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ భాషమోని మల్లేష్, అన్న భాషమోని రామస్వామి ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తలకొండపల్లి మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్,బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ,4000,ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఢిల్లీ నిరంజన్,దస్తగిరి,ప్రకాష్ గౌడ్,వెంకటయ్య గౌడ్,మాస్క్ వెంకటయ్య, భాషమోని శ్రీహరి, ఆంజనేయులు, యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.



## సురుకుమ్మకు కావలసిన వస్తువులను పంపిణీ

**కొడంగల్ ఏప్రిల్ 10 (జనం సాక్షి):** కొడంగల్ మున్సిపల్ పరిధిలో మూడో వాడు యందు పాత కొడంగల్ గ్రామంలో మైనార్టీ సోదరుల పవిత్రమైన రంజాన్ పండుగ పర్వదిన సందర్భంగా సురుకుమ్మకు కావలసిన వస్తువులను కొడంగల్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్ స్థానిక కౌన్సిలర్ శంకర్ నాయక్ మైనార్టీ సెల్ ఆసిఫ్ ఖాన్ చేతుల మీదుగా మైనార్టీ సోదరులకు సరుకులను పంపిణీ చేయడం జరిగింది

## వేసవి కాలంలో నీటి సమస్యలు రాకుండా చేయాలి



**కొడంగల్ ఏప్రిల్ 10(జనం సాక్షి):** కొడంగల్ పట్టణం లోని వేసవి కాలంలో నీటి సమస్యలు రాకుండా వివిధ కాలనీల బోర్ లను పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించిన కొడంగల్ మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి. ఈ ప్రోగ్రామ్ లో కో ఆప్షన్ సభ్యుడు మునీర్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము మురారి. మాఫీ పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో బిజెపి పార్లమెంట్ ప్రాంతీయ ఎన్నికల కార్యాలయం ప్రారంభం

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్11(జనంసాక్షి):** ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని సమీపంలో సమీపంలో బిజెపి పార్లమెంట్ ఎన్నికల ప్రాంతీయ కార్యాలయ ప్రారంభోత్సవం బుధవారం రోజున ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్మూర్ శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేష్ పాల్గొన్నారు. ప్రాంతీయ కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్ని యాదగిరి రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు సరైన అభ్యర్థుల కోసం వెతుక్కోవలసిన పరిస్థితులు ఉన్నాయని దేశంలో 548 పార్లమెంటు సీట్లకు 38 సీట్లు మాత్రమే కాంగ్రెస్కు వస్తున్నట్లు సర్వేలు చెబుతున్నాయని, అన్ని సర్వేల రిపోర్టల ప్రకారం బిజెపి గెలుపు ఖాయమని నరేంద్ర మోదీకి భువనగిరిలో బూర నర్సయ్య గౌడ్ ను గెలిపించి కానుకగా ఇద్దామని, పార్లమెంటులో బూర నర్సయ్య గౌడ్ ఉంటేనే భువనగిరికి అందం అని అన్నారు. రాజకీయ రంగంలో గెలవాలి అనే కసితో పని చేయాలని జైశ్రీరామ్ అని నినాదం లేకపోతే హిందువులుగా బతికి ఏం లాభమని, మానాలు ప్రాణాలు పోయినంక అన్నం ఎందుకని ఆయన ఏదెవ చేశారు. రేవంత్ రెడ్డి డిసెంబర్ 9వ తేదీన రైతు రుణమాఫీ చేస్తానన్న ఎన్నికల వాగ్దానం ఏమైందని, మత ప్రాతిపదికన దేశాన్ని చీల్చినది ఆనాడు కాంగ్రెస్ పార్టీ కాదా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాలుగు నెలల నుండి పేద ప్రజలకు ఏం చేశారు ఆయన మాత్రం నిగనిగలాడే నల్లని కార్లలో తిరగడం తప్ప అన్నారు. ధర్మం కోసం పనిచేసే పార్టీ బిజెపి పార్టీ అని ఆ ధర్మాన్ని రక్షించకపోతే ఇంకా ఏముందని తెలిపారు. బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే కాంగ్రెస్ పార్టీకి వేసినట్లేనని కాంగ్రెస్ పార్టీ అంటేనే కష్టం, ఇప్పుడున్న పరిస్థితులలో రాహుల్ గాంధీ పీఎం అయ్యేది లేదు. దేశంలో 400 సీట్లు బిజెపి కైవసం చేసుకుంటుంది. అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు నిధులు లేవు లంకె బిందెలు లేవు అని అభివృద్ధిని కుంట్టు పరుస్తున్నారని, రాష్ట్రంలో లంకె బిందెలు రావాలి అంటే పార్లమెంటులో బిజెపి గెలవాలి. రాష్ట్రంలో ముఖ్యంగా 10 లక్షల కుటుంబాలు రియల్ ఎస్టేట్ వ్యాపారంపై ఆధారపడి



బతుకుతున్నాయని, రియల్ ఎస్టేట్ వ్యాపారం నడవాలి అంటే బిజెపి అధికారంలోకి రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, మాజీ అధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు బోసుపల్లి ప్రతాప్, పెద్దపల్లి ప్రబారి కొప్పు భాష, నోముల దయానంద్ గౌడ్, రాష్ట్ర నాయకులు నాయిని సత్యనారాయణ, జక్క రవీందర్ రెడ్డి, టేకుల రామ్ రెడ్డి,మండల అధ్యక్షులు దండే శ్రీశైలం, మున్సిపల్ అధ్యక్షులు బూడిద నర్సింహారెడ్డి, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తీగల కృష్ణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలసిన నాయకులు

**మహేశ్వరం, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** మహేశ్వరం మాజీ శాసన సభ్యులు తీగల కృష్ణారెడ్డి ని మీర్పేట్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ క్రోది నామ సంవత్సర ఉగాది శుభకాంక్షలు తెలిపిన మీర్పేట్ మాజీ సర్పంచ్ పాండు గౌడ్, మహే శ్వరం కాంసెన్సీ ఎంబీసీ మాజీ ప్రెసిడెంట్ వజ్రోజ్ రవీంద్ర చారి, మీర్పేట్ మునిసిపల్ కో ఆప్షన్ మేంబర్ రవి నాయక్, గండికోట అంజయ్య, నాని, కందుకూర్ మండలం గుమ్మడ వెల్లి ఎంపీటీసీ బాబూరావు, మహేందర్, గణేష్ నాయక్, యాది రెడ్డి పాల్గొన్నారు.